9th Year Of Publication The Largest Read Telugu Daily On Internet www.vaarttha.com

వార్త
Voice of the People
Fri 6th Aug 21:23 IST



జాతీయవార్తలు
ప్రాంతీయవార్తలు
సంక్షిప్త వార్తలు
వార్త ప్రత్యేకం
సంపాదకీయం
పెళ్ళిపల్లకి
క్లాసిఫైడ్స్
సీరియల్
తెర (సినిమా ప్రత్యేకం)
చెలి (మహిళా ప్రత్యేకం)
ఆట (క్రీడల ప్రత్యేకం)
మొగ్గ (బాలల ప్రత్యేకం)
ఆదివారం ఆన్‌లైన్
నాడి (హెల్త్ స్పెషల్)
వాణిజ్య వార్త
ప్రజావాక్కు
భిన్నాంశం
విద్యావార్త
పూజ
షేర్ మార్కెట్
పంచాంగం
రాశిఫలాలు
శుభాకాంక్షలు
ప్రత్యేక శీర్షికలు
రివ్యూస్
విశ్వవేదం
సాహితి
దరహాసం
నిఘా

# వార్త ప్రత్యేకం

## చిరంజీవి

రామలింగయ్యగారికి పద్మశ్రీ వచ్చినప్పుడు ఒక కాలమ్ రాశాను. అప్పుడు మా పిల్లలు అడిగారు 'ఆయనకి ఫోను చెయ్యవా' అని.

నేను నవ్వి 'ఆయనే ఫోను చెయ్యాలి' అన్నాను.

కరెక్టుగా రెండు నిముషాల్లో ఫోను. మా పెద్దబ్బాయి ఫోను తీశాడు. 'నాన్నగారున్నారా బాబూ!' అని రామలింగయ్యగారు.

'ఉన్నారు'

'ఫోను పెట్టెయ్'

మరో పదినిముషాల్లో ఆయన నాదగ్గరికి వచ్చారు. ఆనందంతో ఆయన కళ్ళ నిండా నీళ్ళు. తర్వాత శంకరదాస్ ఆడిటోరియంలో పరిశ్రమ ఆయనకి సన్మానం చేసినప్పుడు ఈ కాలమ్ కాపీలు పంచారు. అల్లు రామలింగయ్య జీవితమంతా ఆనందాన్ని పంచారు. సంతోషంగా దేశం ఆయన్ని చూసింది. కాని గుండె పగిలిపోయే దుఃఖంలో ఆయన్ని నేను చూశాను. చిన్నబ్బాయి వెంకటేశ్వరరావు పోయినప్పుడు పి.పుల్లయ్య, నేనూ, బాబూరావూ ఉన్నాం.

ఆయన వేదాంతి, వైద్యుడు. 'మీరు హోమియోపతీ నేర్చుకోండి మారుతీరావుగారూ– మీరు బాగా వైద్యం చెయ్యగలరు' అంటూండేవారు.

ఒక మానసిక రుగ్మతతో మా ఆవిడ బాధపడుతున్నప్పుడు రెండే రెండు డోసుల్తో ఆమె ఆరోగ్యం నయం చేశారు. ఆతర్వాత మా ఇంటికి చాలా సార్లు వచ్చారు– నాకోసం కాదు, మా ఆవిడ కోసం.

'ఎక్కడ? అమ్మాయి ఎక్కడ?' అంటూ.

వాడిపోతున్న చెట్టుకి నీరుపోసి ప్రాణం నిలిపిన తృప్తి– మా ఆవిడని చూస్తే అల్లుగారికి.

నాషష్టిపూర్తికి తన వ్యాసాన్ని నాలుగు సార్లు తిప్పి రాశారు. రాయించారు. 'ఇప్పుడు బాబూ రావు ఉంటే నాపని తేలికయ్యేది'అనిమా మిత్రుడిని గుర్తుచేసుకొన్నారు. ఆ వ్యాసమంతా తన హృదయాన్ని ఒలకపోశారు.

ఎప్పుడూ స్టార్‌డమ్ కోసం ఆయన ఆర్రులు చాచలేదు. అది ఆయన అదృష్టం. హాస్యనటులు 'స్టార్స్' అయితే త్వరగా 'రొటీన్' అయిపోతారు. ఆయన ఎప్పుడూ పాత్ర వెనకే నడిచారు. పాత్రలోనే జీవించారు.

నేనెప్పుడూ చెప్తాను– ప్రపంచ చరిత్రలోనే– ఒక్క చాప్లిన్‌వినా– ఇంత సుదీర్ఘమయిన 'కెరీర్' ఉన్న హాస్యనటుడు లేడు. అది ఆయన గడుసుదనానికి, కమిట్‌మెంట్‌కీ నిదర్శనం.

నా మొదటి సినిమానుంచీ రామలింగయ్యగారు నావృత్తిలో పాలుపంచుకొన్నారు. నటుడిగా ఎన్నో పాత్రలు కలిసి నటించాం. పక్కనున్న నటుడు విసిగిపోయేంతగా తన పాత్రతో లజ్జుగుజ్జులు పడతారాయన. చివరికి తెర మీద అద్భుతయిన పాత్ర మూర్తి కడుతుంది.

మావాసూ పోయినప్పుడు నాతోకూర్చుని నాతో సమానంగా కంటతడి పెట్టుకున్నారు. కష్టంలో రామలింగయ్య కొండంత ధైర్యాన్నిచ్చే పెద్ద దిక్కు. మంచి ఆలోచనచెప్తే 'అబ్బా'అంటూ పదిసార్లు పొంగిపోతారు. పెద్ద కష్టాన్ని గుర్తు చేస్తే 'అయ్యో' అంటూ పసిబిడ్డలాగ కుంగిపోతారు.

ఎన్నోకష్టాలు దిగమింగి జాతికి చిరునవ్వుని పంచిపెట్టిన గరళకంఠుడాయన. అది యోగం. ఆయనఅలవాట్లకీ, క్రమశిక్షణకీ, ఆయనలోని కళా కారుడికీ– జీవితమంతా ఆయన సరసననిలచి కాపాడిన మరోఅపూర్వమయి నవ్యక్తి– ఆయన శ్రీమతి. మేం ముగ్గురం ఆయనకి ర్నూలులో రేలంగిఅవార్డు ఇచ్చినసభకి వెళ్తున్నప్పుడు ఒక రాత్రంతా ప్రయాణం చేశాం. అల్లు విజయంలో ఆయన శ్రీమతికి పెద్దవాటా ఇస్తానునేను.
మరొక వ్యక్తి అరవింద్. ఎందరి జీవితాలనో, కెరీర్లనో దిద్దగల దక్షతగల అరవింద్‌తండ్రి ఆరో గ్యాన్ని, జీవన సరళినీ ఒక ఒరవడిలో నిలిపారు. 'మా అబ్బాయి ఈకారు కొనిచ్చాడు' అని గర్వంగా రామలింగయ్య అ న్నసందర్భాలు నాకుగుర్తున్నాయి. తన తర్వాతితరం వైభవం తనకి కొండంత బలాన్నిస్తుంది. ఆ బలాన్ని కొడుకులూ, అల్లుళ్ళూ, ఇటీవల మనవలూ ఆయనకి సమృద్ధిగా కల్పించారు.
నవ్వించే నటుడు ఒక్కసారి– ఒకే ఒక్కసారి– తప్పనిసరిగా ఏడిపిస్తాడు– తను దూరమయిన ప్పుడు– ఆ క్షణం తన చేతుల్లో లేదు కనుక. ఇది జీవితం 'హాస్యం'మీద సాధించే అంతిమవిజయం. అల్లు చిరంజీవి.

గొల్లపూడి మారుతిరావు

Next

Send This Page To Your Friend's E-mail